తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
30 మార్చి 2026
పేజీలు : 8

# లక్షల్లో వేలం.. రహదారిపై సంత.!

- ప్రజల ప్రాణాలే పణంగా మారాయా
- చిరు వ్యాపారుల నుంచి భారీగా దోపిడి
- సరైన మౌలిక వసతులు కల్పించని కాంట్రాక్టర్

**మణుగూరు, మార్చి 29 (జనంసాక్షి):**
అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే సంతలో లక్షల్లో వేలం పాడుకొని రహదారిపై సంత నిర్వహించడం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. ప్రజా రహదారి ఆక్రమించి వ్యాపారం సాగించడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి రోడ్డు ప్రమాదాలకు ముప్పు కలుగుతోంది. ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రతి సోమవారం మండలంలో నిర్వహించే సంత వల్ల పంచాయతీకి ఆదాయ వనరులు సమకూరుతాయని ఉద్దేశంతో వేలం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పేరుతో నిర్వహిస్తున్న వారాంతపు సంత నిబంధనలు తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

### రహదారుల పై సంత నిలిపివేయాలి:

రహదారిపై ప్రచారి సామాన్లు, పండ్లు, కూరగాయలు అమ్మకాలు కొనసాగించడం వల్ల పాదాచారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం వేళ పాఠశాల విద్యార్థులు చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొంది. గతంలో అత్యవసర వాహనం వెళ్లలేక రోగులు భయం గుప్పిట్లో బయట పడ్డారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం అయితే ప్రాణాలు గాల్లో కలిసినట్లే... ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా చిరు వ్యాపారుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు..

### సరైన స్థలం కేటాయించాలి:

సంత నిర్వహణకు సరైన స్థలం ఉన్నా వేలం ఎక్కువగా వస్తున్న కారణంతో రహదారిని ఎంచుకోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా..? లేక అక్రమాలకు మౌన అనుమతా..నిధులు ఎవరివి..? నిర్వహణ ఎవరిది.? ఏమి జరుగుతుందో అంతు చిక్కని ప్రశ్నగా మారింది. నిబంధనల ప్రకారం సంతలు ప్రత్యేకంగా కేటాయించిన స్థలాల్లో మాత్రమే నిర్వహించాలి కానీ ఇక్కడ పోలీస్ అనుమతులు లేవు.. ట్రాఫిక్ నియంత్రణ లేదు.. అగ్గిమాపక, ఆరోగ్య భద్రతపై శ్రద్ధ లేదు... మండల పరిషత్ ,రెవెన్యూ అధికారులు అనుమతులు లేవు

ఇవన్నీ తెలిసిన రహదారిపై సంత ఎలా నిర్వహిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇలా గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే భద్రత ఎవరిది వేలం పాడుకున్న వ్యక్తిదా.? అనుమతులు ఇచ్చిన అధికారులుదా? లేక మౌనంగా చూస్తున్నాం పోలీస్ శాఖదా..? ప్రజా రహదారులు వ్యాపారానికి కాదు. ప్రజా. రక్షణకు..





### అధికారులు చర్యలు చేపట్టాలి:

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై సంతలను తక్షణమే నిలిపివేయాలి. ప్రత్యామ్నాయ స్థలంలో సంత నిర్వహణకు చర్యలు తీసుకోవాలి.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

## మేళ్లచెరువు శివాలయాన్ని సందర్శించిన బిజెపి మంత్రి చంద్రశేఖర్ జి

**మేళ్లచెరువు( జనంసాక్షి)**
మేళ్ళచెర్వు మండల కేంద్రం లో శ్రీ ఇష్టకామేశ్వరి స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయాన్ని మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ల దేవాలయాలను సందర్శించిన రాష్ట్ర బీజేపీ పార్టీ సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జీ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామివారి శాస్త్రవస్త్రములతో సత్కరించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగెల్ల శంబిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ ఆలయ అర్చకులు శివ ధనంజయ శర్మ



మేళ్లచెరువు మాజీ సర్పంచ్ పందిర్లపల్లి శంకర్ రెడ్డి సాతులూరి సురేష్ హరి లక్షణ కుమార్ ఆలయ సిబ్బంది బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ చామలను కలిసిన డీసీసీ అధ్యక్షులు

**నల్లగొండ ప్రతినిధి,జనం సాక్షి:**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.

## నల్లగొండ మున్సిపల్ కార్పోరేషన్ 281.46 కోట్ల

# బడ్జెట్‌కు ఆమోదం

**అభివృద్ధి కి పట్టం : మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**






**నల్లగొండ ప్రతినిధి,మార్చి 29,జనంసాక్షి:**
నల్లగొండ మున్సిపల్ కార్పోరేషన్ నగర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను పురపాలక మండలి ఆదివారం ఆమోదించింది. మొత్తం రూ. 28146.74 లక్షల అంచనా బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నగరంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం,తాగునీరు వంటి కీలక రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టగా, పురపాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. బడ్జెట్ వివరాల ప్రకారం పన్ను రాబడుల ద్వారా రూ. 3024.57 లక్షలు, పన్నేతర రాబడుల ద్వారా రూ. 2737.47 లక్షలు, అసైన్డ్ ఆదాయం ద్వారా రూ. 1200 లక్షలు, గత ఆర్థిక సంవత్సరపు మిగులు రూ. 932.27 లక్షలు లభిస్తాయని అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్ల రూపంలో రూ. 20301.14 లక్షలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఖర్చుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాలకు రూ. 2026.50 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 575.50 లక్షలు, విద్యుత్ బిల్లులకు రూ. 702 లక్షలు, హరితహారం కార్యక్రమాలకు రూ. 697 లక్షలు కేటాయించారు. మొత్తం తప్పనిసరి ఖర్చులకు రూ. 4001 లక్షలు, ఇతర నిర్వహణ ఖర్చులకు రూ. 985.60 లక్షలు కేటాయించారు.అభివృద్ధి కార్యక్రమాల కింద అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనారిటీలు నివసించే ప్రాంతాలు, మురికివాడలలో మౌలిక వసతుల కోసం రూ. 649 లక్షలు కేటాయించారు.పార్కులు, వైకుంఠధామాలు, ప్రజా మరుగుదొడ్లు, మార్కెట్లు, డంప్‌యార్డులు, వీధి వ్యాపారుల మండలాలు, జిమ్‌లు, పార్కింగ్ స్థలాల అభివృద్ధికి రూ. 235 లక్షలు కేటాయించారు. అదనంగా వివిధ వార్డుల అభివృద్ధి పనులు మరియు మూలధన వ్యయాలకు రూ. 1845 లక్షలు కేటాయించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర అలాగే సమావేశంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా

## 6గురు చిన్నారులకు గాయాలు



**కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) :** ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో దానిలో ఉన్న 6గురు చిన్నారులకు గాయాలైన ఘటన కారేపల్లి మండలం జమాళ్లపల్లి సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరుపల్లికి చెందిన వజ్జా సునిల్ తన ఆటోలో 6గురు చిన్నారులకు సరదాగా ఎక్కించుకొని జమాళ్లపల్లి వైపు తీసుకవెళ్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో దానిలో ప్రయాణిస్తున్న పులసం యశ్వంత్, అలెం స్నేహిత్,దనసరి భారత్, అలెం తేజ, అలెం చిట్టు, దనసారి ప్రవీణ్ లకు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు గాయాలైన చిన్నారులను కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చిన్నారులలో ఇద్దరికి తీవ్రంగా గాయాలైనాయి.

## వాహదారులు రక్షణాత్మక డ్రైవింగ్ పై దఅష్టి పెట్టాలి

### కారేపల్లి ఎస్సై గోపి




**కారేపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** వాహనదారులు రక్షణాత్మక డ్రైవింగ్ పై దఅష్టి పెట్టాలని కారేపల్లి ఎస్సై బైరు గోపి అన్నారు. ఆదివారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కారేపల్లి క్రాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయడం ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ నిషేధమని, మైనర్ల కు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను కోరారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.

## ఎర్రబోడులో విద్యుత్ తీగల అపహరణ

**కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) :** సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామంలో కరెంట్ స్తంభాలకు ఉన్న విద్యుత్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ పరిసరాల్లో వ్యవసాయ భూములకు వెళ్ళు సుమారు పది కరెంటు స్తంభాలకు సంబంధించిన విద్యుత్ తీగలను కత్తిరించి దొంగిలించారు. ఈ ఘటనతో గ్రామంలోని రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆదివారం ఉదయం బాధిత రైతులు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో వైర్ల చోరీ, విద్యుత్ మోటర్ల దొంగతం వంటి సంఘటనలు జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.

# చోరీకి పాల్పడిన దొంగలను అరెస్ట్

### రిమాండ్ కు పంపిన ఎస్ఐ కస్తాల గోపికృష్ణ

**పెన్ పహాడ్ మార్చి 29(జనంసాక్షి)** చోరీ చేసిన సొత్తును అమ్మడానికి వెళుతున్న దొంగలను పట్టుబడి చేసినట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి..ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో తన సిబ్బందితో మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్లడంతో వారిని ఆపి విచారించగా నేరేడుచర్ల గ్రామానికి చెందిన నర్సింగ్ గంగాధర్, అల్లంపూర్ వీరబాబులు గుర్తుంచినట్లు తెలిపారు ఈనెల 24న మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన బంగారు సుధాకర్ చారి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని బంగారు చెవి కమ్మలు, లక్ష్మీదేవి బంగారం, మూడు వెండి గిన్నెలు, ఒక గ్లాసు, ఒక మొలతాడు, ఒక జత మువ్వల పట్టీలు చోరీ చేసి ఎవరికి అనుమానం రాకుండా అమ్ముకోవడానికి సూర్యాపేటకు వెళుతుండగా పట్టుబడి చేసి వారి వద్ద నుండి పై వస్తువులు రికవరీ చేసి రెండు సెల్ ఫోన్లు, ఒక బైక్ సీజ్ చేసినట్లు అదేవిధంగా నిందితుల ఇద్దరిని సూర్యాపేట కోర్టు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్, ప్రవీణ్ కుమార్,వంశీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...



## మేళ్లచెరువు మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

**మేళ్లచెరువు ( జనంసాక్షి)** మేళ్లచెరువు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మేళ్లచెరువు మండలం పార్టీ అధ్యక్షుడు బొగ్గవరపు వీరభద్రరావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు చిత్రసీమలో తిరుగులేని సూపర్ స్టార్ గా ఎదిగి రాజకీయాల్లో సంచలనం సృష్టించిన నాయకుడుగా చరిత్రలో నిలిచారు 1923 మే 28న నిమ్మకూరులో జన్మించిన ఆయన దాదాపు 300కు పైగా చిత్రాల్లో నటించి 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటార న్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారుపల్లి రామకృష్ణ పుచ్చకాయల శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు వైకుంఠపు సుధాకర్ మునగ గోపి వైకుంఠపు శంకర్ భావన నారాయణరావు కొడారి సత్య నారాయణ వైకుంఠపు నాగేశ్వరరావు కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో పిల్లలు, గర్భిణి స్త్రీలు, వృద్ధులు,

# జాగ్రత్తలు తీసుకోవాలి

### వైద్యాధికారి పున్న నాగిని

**నేరేడుచర్ల (జనంసాక్షి ) :** రాబోయే వేసవి కాలంలో పిల్లలు గర్భిణీ స్త్రీలు వయోవృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి పున్న నాగిని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇంటి వద్దనే ఉండవలెను బయటికి వెళ్ళకూడదు అత్యవసర పరిస్థితిలో బయటకు వెళ్ళవలసి వస్తే రుమాలు,గొడుగు, టోపీ ధరించుకొని వెళ్లాలి.వీలైనంత వరకు తెల్లని వస్తువులు ధరించాలి గర్భిణీ స్త్రీలు ఎక్కువగా 8 నుండి 10 గ్లాసుల నీటిని తాగుతూ ఉండాలి. సన్ క్రీములు లోషన్లు వాడుతూ ఉండాలి చెప్పులు లేకుండా బయటికి వెళ్ళకూడదు ఎక్కువసేపు వ్యాయామం చేయకూడదు అలా చేయటం వలన చెమట రూపంలో లవణాలు బయటికి వచ్చి డిహైడ్రేషన్ అయ్యే ప్రమాదం ఉంటుంది కావున గర్భిణీ స్త్రీలు ఎక్కువగా విశ్రాంతిని తీసుకోవాలి డాక్టర్ చెప్పినట్లు మందులను వాడుతూ ఇంట్లోనే ఉండాలి. పిల్లలను ఎండలో తిరగనీయకూడదు నీడలో ఉంచి వారికి కావాల్సిన ద్రవ పదార్థాలను ఇస్తూ కాపాడుకోవాలి. వయోవృద్ధులు 11 గంటల నుండి మూడు గంటల వరకు బయటకు వెళ్లకూడదు ఇలాంటి తగు జాగ్రత్తలు వహిస్తూ వడదెబ్బ తగలకుండా చూసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎవరైనా ఎండవేడికి వడదెబ్బ బారిన పడితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చి తగిన చికిత్స చేయించుకోగలరు.అంగన్వాడి సెంటర్లు ,ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రామ పంచాయతీలలో, పాఠశాలలో ఓఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి కావున ఎవరైనా వడదెబ్బతో బాధపడితే వెంటనే ఆశ కార్యకర్తను సంప్రదించి ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకొని వీలైనంత సార్లు వాటిని తీసుకుంటూ శరీరంలో నీటిని కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోగలరు సూచించారు.

## మూసీ విషపు నీరు బదులుగా గోదావరి జలాలు అందించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా



**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** మూసీ నది కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న భూదాన్ పోచంపల్లి ప్రాంత ప్రజలు, రైతులకు గోదావరి జలాలు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి శామీర్‌పేట చెరువు, అక్కడి నుంచి ఏదులాబాద్ ద్వారా మూసీ కాల్వలోకి నీటిని మళ్లించి సాగునీరు అందించాలని సూచించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నారాయణగిరిలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ మూసీ విషజలాల వల్ల భూములు పాడై పంటలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, టౌన్ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, టౌన్ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి, నాయకులు గూడూరు క్రిష్టా రెడ్డి, సామల సత్తిరెడ్డి, రామస్వామి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నాకు తరలిరావాలి

### ✧ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి ✧ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య



**సంస్థాన్ నారాయణపురం. మార్చి 29. (జనంసాక్షి):** రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీరు అందించాలని, సిపిఐ చేపట్టిన ప్రచార జాత ఆదివారంతో రెండో రోజుకు చేరుకుంది. రెండవ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గిరిజన తండాలలో కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించబోయే మహా ధర్నా కార్యక్రమాన్ని రైతులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలానికి సాగునీరు అందించడం కోసం రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయడమే ఏకైక మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రాచకొండ రిజర్వాయర్ ఏర్పాటుపై ప్రభుత్వం ఓ ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. శివన్నగూడెం ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ఏర్పాటు చేసి రాచకొండలో రిజర్వాయర్కు నీటిని తరలించి తద్వారా గొలుసుకట్టు చెరువుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. లేనట్లయితే నారాయణపురం ఎప్పటికీ ఎడారి ప్రాంతంగానే మారిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు పల్లె మల్లారెడ్డి, జగన్,గణేష్, ఈది మల్లయ్య,సింగపంగ రమేష్, ఎర్రోళ్ల లింగస్వామి,గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31న కనగల్లు ప్రాథమిక వైద్య కేంద్రంలో

# హెల్త్ క్యాంపు నిర్వహణ

**కనగల్లు, మార్చి 29 (జనంసాక్షి)**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈనెల 31న (మంగళవారం) కనగల్ ప్రాథమిక వైద్య కేంద్రంలో హెల్త్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ గాదరి రామకృష్ణ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జనరల్ ఫిజీషియన్, గైకొనాలజిస్ట్, కీళ్లు, ఎముకల , కంటి , దంత లకు సంబంధించిన డాక్టర్లు వస్తున్నారని, శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలు కూడా చేయ నున్నట్లు తెలియజేశారు. మండల పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ ఆరోగ్య సమస్యల పై డాక్టర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఎం పి హెచ్ డబ్ల్యు ఎస్ హెచ్ జి సభ్యురాలు, సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు అంగన్వాడి సిబ్బంది పాల్గొనాలని కోరారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

సూర్యాపేట( జనంసాక్షి):



మొబైల్ షాపు యజమానులు కంపెనీ బ్రాండ్లను విక్రయించడం ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.ఆదివారం ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ ఏర్పడినప్పుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతులు మీదుగా మొదటగా కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. నేడు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా మొబైల్ షాప్ యజమానులు సేవలను అందించాలని అన్నారు. కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలు అందించాలని అన్నారు.మొబైల్ యాక్సెసరీస్ అమ్మకాలు పెంచుకోవాలని పేర్కొన్నారు.దాదాపు 400 మంది సభ్యులు సూర్యాపేట పట్టణ మొబైల్ షాప్స్ అసోసియేషన్ లో సభ్యత్వాన్ని కలిగి ఉండటం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు మొరిశెట్టి లక్ష్మాది అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పాషా , ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి మాడుగుల జయ ప్రసాద్, బెలిదే ముకుందం, యర్రమల్ల ప్రసాద్, బండి శ్రీనివాస్, బత్తుల శశిధర్, ఉప్పల శ్రవణ్ కుమార్, జాలగిరి ప్రసాద్, రమేష్ రెడ్డి, నరేష్, మీరా, చల్లా శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ బలోపేతానికి కృషి చేయాలి



**సూర్యాపేట(జనంసాక్షి) :**

ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సయ్యద్ గౌస్ పాషాను ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, నసీర్ మాస్టర్, ఆర్టిస్ట్ భవాని, మనో, విష్ణు, కీర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం

**కనగల్లు, మార్చి 29 (జనంసాక్షి)**




ధర్వేశిపురం జి ఎల్ ఆర్ గార్డెన్లో గుడిపల్లి గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 56 సంవత్సరాల క్రితం గ్రామం నుంచి నల్లగొండ పట్టణ కేంద్రంలో స్థిరపడిన గుడిపల్లి గ్రామ వాసులు ఒకే వేదిక వద్దకు చేరి తమ తమ యోగక్షేమాలను తెలుసుకోవడంతోపాటు వివిధ రంగాలలో స్థిరపడిన వ్యక్తుల గురించి ఆరా తీశారు. ఒకరికొకరు ఆత్మీయ బంధంతో చిన్ననాటి వయసులో చేసిన పనుల గురించి గుర్తు చేసుకుంటూ చిరునవ్వులతో వేదిక ఓ పండుగ వాతావరణం గా నిండిపోయింది. వ్యాపారాలు, వ్యవసాయాల గురించి, కుటుంబ సభ్యులలో ఉద్యోగ అవకాశాల గురించి గ్రామ పెద్దలుచర్చించుకున్నారు. అనంతరం విందు భోజనాలు స్వీకరించి ఎవరి నివాసాలకు వారు తిరుగు పయన మయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి, పానుగంటి శ్రీనివాస్, ఎం ముత్యాలు, లవ కుమార్, గురువారెడ్డి, ధనంజయ్, మల్లె పెల్లి గిరిజ, శకుంతల, శోభ, త్రివేణి, డానియల్, మల్లికార్జున్, ధనయ్య అంజయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

**కోదాడ, మార్చి 29( జనంసాక్షి):**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి తరలి వెళ్లి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోదాడ పార్టీ కార్యాలయం లో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయంతోనే నాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే అధికారంలోకి తీసుకువచ్చి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటుందని,రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి తెలుగు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్ళపల్లి సురేష్, జనపనేని కృష్ణ రావు , గురవయ్య, కట్టా సతీష్, కొల్లు సత్యనారాయణ, కోడె వాసు, చాపల శ్రీను, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, శోభన్, సర్పంచులు చల్లా గురవయ్య, ఉమా పిచ్చయ్య, వేమూరి సతీష్, ఏటుకూరి సురేష్, నరేష్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి

○అండర్ టన్నెల్ పనులు ప్రారంభించాలి

○ప్రాజెక్టు పూర్తికి ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలి

○సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన రైతు సంఘం



**కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి చీమలపాడు వద్ద అండర్ టన్నెల్ నిర్మాణం చేసే గుట్టల ప్రాంతాన్ని ఆదివారం తెలంగాణ రైతు సంఘం బఅందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు అందాలని మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం 100 రోజుల మహాప్రస్థానం గోదావరి జలాల సాధన పాదయాత్రతో దుమ్ముగూడెం ప్రాజెక్టు వెలుగులోకి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు గా పేరుమారిన ఈ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా లో కామేపల్లి, కారేపల్లి, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కుసుమంచి మండలాల్లో భూములకు సాగునీరు అందించటం తో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించనుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువలు పూర్తి అయ్యాయని, ఖమ్మంజిల్లాలో తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడు వద్ద పనులు జరిగాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన పనులు లో కారేపల్లి మండలం చీమలపాడు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుంటల్లో 2 కిలోమీటర్ల అండర్ టన్నెల్ నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దీర్ఘ కాలం పట్టే పనులు ప్రారంభం చేయకుండా కేవలం మట్టి కాలువలు, త్రవ్వకం చేయడం ఆశ్చర్య పరుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం రూ.336 కోట్లు మాత్రమే కేటాయించారని, బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లోని ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాల అందించేందుకు భాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కఅష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ లో నిర్వాసిత రైతులకు వేరు వేరు భూమి ధరలు నిర్ణయించి పరిహారం అందించడం సరికాదన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికి ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు సేకరించిన భూమిలోని పంట ఫలసాయం రైతులకే చెందాలని దీనిపై మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, సూరపాక ధనమ్మ, దారవత్ వినోద్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ జండా ఆవిష్కరణ

**భద్రాచలం మార్చి 29 (జనంసాక్షి)**
అణగారినా వర్గాల కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకొని 44 వ వసంతాలలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం కూనవరం రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు ఆధ్వర్యంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఆరో వార్డు సభ్యురాలు అభినేని వినీల రాణి జెండాను ఎగుర వేసి, స్వర్గీయ నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టీడీపీ రాష్ట్ర నాయకుల, కొడాలి శ్రీనివాస్ కుంచాల రాజారాం తాళ్లూరు చిట్టిబాబు, సోసైటీ చైర్మన్ అభినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అనేక అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి, పేదల జీవన విధానాన్ని మార్చారని కొనియాడారు. పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, ప్రజలకు మేలు చేకూర్చారని, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, పింఛన్ల వంటి పథకాలను ప్రారంభించిన అరుదైన నాయకుడని ఎన్ టీ ఆర్ అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కూడు, గుడ్డ, గూడు వంటి పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుకు ఎన్టీఆర్ ఆద్యుడయ్యారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేపాక రాంబాబు, రాజమండ్రి అచ్యుత, అక్కుల జ్యోతిర్మయి, కొండవీటి అశోక్, పోటు వెంకటేశ్వర్లు, కొర్లపాటి రాము, చిట్టిబాబు, కొడాలి చంటి, అక్కుల శ్రీను, కొండవీటి చిరంజీవి, కొండవీటి రమేష్, కొండవీటి సుబ్రమణ్యం, గుణ్ణం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెదాపా ఆవిర్భావ దినోత్సవం

**చంద్రుగొండ, మార్చి 29 (జనంసాక్షి):**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం చంద్రుగొండ మండల కేంద్రంలో తేదాపా దిమ్మ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి తెదాపా జెండాను మండల అధ్యక్షులు వారాధి సత్యనారాయణ ఎగరవేశారు. ఈ సందర్భంగా తెదాప హాయంలో జరిగిన అభివృద్ధిని నందమూరి తారక రామారావు పాలన గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు వెంకటేశ్వర్లు కోడుమూరు సత్యం పరమేశ్వరరావు ప్రసాదు అప్పయ్య చౌదరి నెక్కడపు శ్రీను రామారావు రాంబాబు లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.






# గుర్రంపోడు మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు

**గుర్రంపోడు, మార్చి 29, (జనంసాక్షి)**
వేసవికాలంలో పెరిగే ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు, బాటసారులకు చల్లని తాగునీరు అందించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ నాగులవంచ నరసింహారావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు, స్థానిక సర్పంచ్ జాల యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండల తీవ్రత వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ్, సర్పంచులు సింగం బాలకృష్ణ, పిల్లి ఉమారాణి అభినయ్, సల్వాది సత్యవతి నగేష్, మాజీ సర్పంచ్ బచ్చనబోయిన శ్రీనయ్య, ఉప సర్పంచ్ కోట్ల సుప్రియ శ్రీనాథ్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, నాగులవంచ పరశురామ్ రావు, కామల్ల రాములు, నాగులవంచ లక్ష్మీ నారాయణ రావు, కూనూరు సైదిరెడ్డి, నాగులవంచ నాగేశ్వరరావు, మేకల వెంకట్ రెడ్డి, గంటేల శంకర్, ఇనుపాముల రామారావు, కట్టెబోయిన రాంబాబు, షేక్ మొహిన్, షేక్ సిరాజ్, జాల నరసింహ, బొమ్ము నాగరాజు, భూపతిరాజు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

**కోదాడ టౌన్ మార్చి 29( జనం సాక్షి );**
ఎండకాలం,వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాన్ని నివారించడానికి కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సర్పంచ్ మందుల నాగయ్య ఆదివారం విద్యుత్ అధికారులను సమన్వయం చేసుకుంటూ కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ వీరబాబు, నారపరెడ్డి, శ్రీను విద్యుత్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**బూర్గంపహాడ్ మార్చి 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్ ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రమైన బూర్గంపహాడ్ శివారు కిన్నెరసాని వాగు నుంచి అక్రమంగా ఇసుక లోడ్ చేసుకుని వస్తున్న మూడు ట్రాక్టర్లను అందిన సమాచారం మేరకు సిబ్బందితో అక్కడకు చేరుకుని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పెద్దవూర మార్చి 29 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు జరుపుకోవడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పేద ప్రజల కోసం ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం పేదలకు రెండు రూపాయలకు బియ్యం ఇవ్వడం ఏకేబిఆర్ ప్రాజెక్ట్ నిర్మించడం నల్గొండ ను సస్యశ్యామలం చేయడం జరిగిందని మండల నాయకులు కొట్టే శ్రీను నరసింహ రెడ్డి ముత్తారెడ్డి జగదీష్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు పినపాకలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**పినపాక, మార్చి 29(జనంసాక్షి):**
పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు.
ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఒక సువర్ణావకాశమని వైద్యులు తెలిపారు. పినపాక ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.



# మలిదశ ఉద్యమకారుల అరెస్ట్




**చంద్రుగొండ, మార్చి 29( జనంసాక్షి ):**
ఈనెల 30న హైదరాబాదులో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఉద్యమకారులను స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా నాయకులు జాఫర్ తదితరులు మాట్లాడుతూ ఉద్యమకారుల అరెస్టు అప్రజాస్వామికమని ఆయన విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో పలువురు ఉన్నారు.

# జేఏసీ రిలేదీక్షలు భగ్నానంతరం పునఃప్రారంభం

**❑ కార్మికులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదు**

**బూర్గంపహాడ్ మార్చి 29 (జనంసాక్షి)**
శ్రీరామనవమి నేపథ్యంలో ఐటీసీ యాజమాన్యం వత్తిడితో గురువారం రాత్రి భగ్నం చేసిన రిలేదీక్షలను ఆదివారం తిరిగి ప్రారంభించారు. ఐటీసీ పీఎస్పీడీలో కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, యాకూబ్పాషాలు అన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలతో పాటు 14వ వేతన ఒప్పందం జేఏసీతో కలిసి చేయించాలని, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలేదీక్షా శిబిరాన్ని టీఎన్టీయూసీ గుర్తింపు సంఘం బాధ్యులు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డి, జీవన్రెడ్డిలతో పాటు ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, సందీపం బాబు, ధర్మపురి వర్ధన, పగడాల రమణమ్మ, గందు ప్రసన్న, స్వరూప, పద్మ, లత, రజిత, భూదేవి, సత్యవతి, మోషేలు సందర్శించి జేఏసీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో గల్లా ఉమామహేశ్వరరావు, మర్రి వెంకటరెడ్డి, బోళ్ల సమ్మక్క, గంగ, విజయ, భారతి, వెంకటనరసమ్మ, రమణ, సిరి, అచ్చమ్మ, అనసూర్యలు పాల్గొని నినాదాలు చేశారు.



